జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H NL. 18
సంపుటి 59 సంచిక 14
8-4-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

ప్రచురణ: నెల్లూరు మిత్ర రాయలసీమ

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ఎడగారు పెట్టకండి- వెతలు పడకండి!

నెల్లూరు రైతాంగానికి, ముఖ్యంగా పెన్నార్ ఆయకట్టు క్రింద ఎ ని గా రు సాగుచేసే రైతాంగానికి ఆ ఆ విపత్సమంటి వార్త ఇది. ఒక్క ఎరుగు రైతులకోసం, పెన్నార్ హయకట్టు ఆధారంగా ముందుగా మేం గొలుసువాడ పోసిపెట్టుకొనేవారికి; నిమ్మ, మామిడి, ఆవిడి, వెదవ, కూరగాయ తోట లను ఎమ్మెర్ మోటార్ల ఆధారంగా పెంచే రైతులకుకూడా విచిగరించాలి వార్త.

విద్యుచ్ఛక్తిశాఖ నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీరుగారు ప్రకటనలోని వ్యవహారపు మాటలు ఇవి:

"వ్యవసాయ పంపుసెట్లకు వచ్చే పర్ణమ 10-4-88 తేది నుండి గణనీయంగా తగ్గించుటకు నిర్ణయించడ్డాయి. వ్యవసాయదారులను రక్షించి పంటలను వేయవద్దని లేదా కనీసం సాగరంభపంపు సెట్లు ఉపయోగం అవసరంలేని పంటలను ఎంచుకోవలసిందిగా రైతులను విద్యుచ్ఛక్తి శాఖ కోరుతున్నట్లు నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీరు తెలియజేశారు".

'తెలుగు సమాచారం'' గా వేదుకూర్చు కున్న పౌర సంబంధాల ద్వారా ఆరి అయిన ప్రకటన ఇది.

ఆ ప్రకటనలో విద్యుచ్ఛక్తి కొరతకు

నెల్లూరు రైతాంగానికి అశనిపాతం వంటి వార్త

కారణాలుకూడా వివరించబడ్డాయి. నాలు గేళ్ళనుండి వర్షాలు లేక హైడల్ విద్యుత్తు బాగా తగ్గిపోయిందనీ, ఇతర రాష్ట్రాలకు ఇవ్వగలిగినంత అదనపు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయలేకపోతున్నామనీ, పరిశ్రమలకోసం, వ్యవసాయ పంపుసెట్లకే కాకుండా, ఇంటి దీపాలకు కూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేయలేని దౌర్భాగ్యస్థితికి దేశం దిగజారిపోయిందనీ తెలుగుదేశం ప్రభుత్వం చివరకు ఇలాంటి కారణాలుకూడా చెప్పవలసి వచ్చిందని ఎద్దేవా చేస్తున్నారు ప్రతిపక్షాలవారు.

ఇంత ఘోరమైన సంక్షోభాలు రేపు ఎప్పుడైనా ఇంత చాయ మైన విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడుతుందా? వర్షాలు తక్కువ, రిజర్వాయర్లు నిండక పోవడం నిజమేకావచ్చు. కాని కారణం అసలు కారణం విద్యుచ్ఛక్తి వినియోగాన్ని తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం; దానికి నిదులు, కోరపెట్టడం వల్లనే ఇప్పుడు ప్రకాశకేంద్ర కార్యనిర్వాహక ఇంజనీరుగారు ఈ కారణాలు చెప్పవలసి వస్తోంది అని ఎవరికి కారణమని పొడగ రాష్ట్రంలోను ఇప్పుడిదిగినంత అనవసర విద్యుచ్ఛక్తి కలిగివుండిన మన రాష్ట్రం ఎలాగు పరిస్థితికి వచ్చిందీ, వ్యవసాయ పంపుసెట్లకే కాదు, ఇంటి దీపాలకు సైతం విద్యుచ్ఛక్తి సరఫరా చేయలేని దౌర్భాగ్యస్థితికి దేశం దిగజారిపోవడానికి కారణమెవరు అనేది ఈ రుస్తి తీసే కారణం. తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి రాకముందు పొరుగు రాష్ట్రాలకు ఇవ్వగల

ఏ మంత్రికి మూడుతుందో?

(హైదరాబాద్ వృత్తాంతం)

ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కర రావుకి రాజీనామాకి సిద్ధం కావాలని ఢిల్లీ నుంచి ఆదేశాలు వచ్చాయని, ఆయన ఆ ఆదేశాలను ధిక్కరించారని, ఆయన స్థానంలో మరొకరిని ఎన్నుకోవడానికి ఈ నెల 9వ తేదీన శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని ఈ రోజు ఉదయం నుంచి ఒకటే ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారం ఎంతవరకు నిజమో తెలియదు. ఈ ప్రచారం ఎవరు ప్రారంభించారో కూడా తెలియదు. ఈ ప్రచారం ఎందుకు ప్రారంభమయిందో కూడా తెలియదు. ఈ ప్రచారం ఎవరు ప్రారంభించినా, ఎందుకు ప్రారంభమయినా, ఈ ప్రచారం వల్ల ఒక ప్రయోజనం మాత్రం కలిగింది. ఈ ప్రచారం వల్ల ఏ మంత్రికి మూడుతుందో అన్న ఆసక్తి ప్రజలలో కలిగింది.

ఈ ప్రచారం ఎవరు ప్రారంభించినా, ఎందుకు ప్రారంభించినా, ఈ ప్రచారం వల్ల ఏ మంత్రికి మూడుతుందో అన్న ఆసక్తి ప్రజలలో కలిగించడం ద్వారా ఈ ప్రచారం ప్రారంభించిన వారి ఉద్దేశం నెరవేరిందనే చెప్పాలి. ఈ ప్రచారం ప్రారంభించిన వారి ఉద్దేశం ఏమిటో ఎవరికీ తెలియదు. ఈ ప్రచారం ప్రారంభించిన వారి ఉద్దేశం ఏమిటో తెలియకపోవడం వల్ల ఈ ప్రచారం ప్రారంభించిన వారి ఉద్దేశం నెరవేరిందనే చెప్పాలి.

ఈ ప్రచారం ప్రారంభించిన వారి ఉద్దేశం ఏమిటో ఎవరికీ తెలియదు. ఈ ప్రచారం ప్రారంభించిన వారి ఉద్దేశం ఏమిటో తెలియకపోవడం వల్ల

[illegible]

మధ్యతరగతి వారికి?

తెలుగుదేశం ప్రభుత్వ ప్రాణం కిలో రెండు రూపాయల బియ్యంలో వుంది. అందువల్ల ఇతర ఏ అభివృద్ధి కార్యక్రమాన్ని బలి పెట్టి అయినా రాష్ట్ర ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తుంది. స్థూలంగా ఆలోచిస్తే, ఆ బియ్యం ఎవరికి చెందాలో, వారికి చెందుతుందే ఆక్షేప విధం. కాని ఆ చౌకబియ్యాన్ని పేదవారికంటే దళారులే ఎక్కువగా భోంచేస్తున్నారనిపిస్తుంది గ్రామాలలోని చౌకడిపోల ద్వారా పంపకమయ్యే బియ్యం ఒక్కటే కాదు, పామొలిన్ ఆయిల్ చక్కెర వగైరా నిత్యావసర వస్తువులుకూడా పూర్తిగా సద్వినియోగం కావడంలేదు.

ఈ డిపోలకు సంబంధించి అంతా అబద్ధం, అవినీతే. కార్డుల సంఖ్య మొదలు, పంపకం వరకు దగాగానేవుంది. అంతా దగా అనడం మా వుద్దేశ్యంకాదు; కాని సగమైనా పేదవారికి అందుతున్నాయా అనేది మా సందేహం. సాధారణంగా ఏ కార్డుకూ ఇరవై ఐదు కిలోల బియ్యం అందవు. ఐదో పదో కిలోలు తీసుకుంటారు; మిగిలి పోతే డీలరు అయి పోయాయని పొమ్మంటారు; కార్డులో మాత్రం ఇరవైఐదు కిలోలు ఇచ్చినట్లు నమోదై పోయివుంటుంది. చక్కెర పేదవాళ్ళందరికీ అవసరం లేదు; అందువల్ల అందులో కొంత పెద్దవారికి చెందితే, కొంత డీలరు స్వంత అమ్మకానికి మిగులుతుంది. ఆయిల్ గిరాకీ తెలిసిందే; డీలరుకు మంచిలాభం చేకూర్చేది అదే. ఫోటో పద్ధతులు పెట్టినా, ఎన్ని పకడ్బందీ విధానాలు అవలంబించినా దొంగకార్డులు వుండనే వున్నాయి. ఏ వున్నతాధికారి అయినా హఠాత్తుగా ఒక డీలరు అంగడిమీదనో, ఇంటిమీదనో దాడిచేస్తే ఇటువంటి దొంగకార్డులు ఎన్నైనా బయట పడవచ్చు.

అవినీతికి, అక్రమ పంపకానికి కేవలం డీలర్లనే నిందించలేము. వారూ ఎంతోమంది అధికార్లను, అనధికార్లను సంతృప్తి పరచాలి; వారి అనుగ్రహాన్ని సంపాదించుకోవాలి. అందువల్ల పంపకం నమోదులలో, కార్డుల సంఖ్యలో, వస్తువుల దుర్వినియోగంలో ఎన్ని లోపాలున్నా అన్నీ సర్దుకొనిపోరాయి. లెక్కలు సరిచూచి సంతకాలు పెట్టవలసిన వారందరూ డీలర్ల అవినీతిలో ఏదో ఒక రూపంలో ఎంతో ఒకంత భాగస్వాములు కాబట్టే తుయ్‌కయ్ మనకుండా అంతా సజావుగా జరిగి పోతున్నట్టు సంతకాలు పెట్టేస్తారు. ఈ అక్రమాలకు ప్రత్యక్ష సాక్షులైన ప్రజలు నిస్సహాయులు కాబట్టి గొణుక్కొని సణుక్కొని వూరు కుండిపోరారు. నెల్లూరునుంచి పట్టణంలోకూడా చౌకడిపోలు సరిగా సంతృప్తికరంగా పనిజేయడంలేదంటే ఇక మారుమూల పల్లెల సంగతి అనుకోవడం ఎందుకు?

పేదవారికి పూర్తిగా అందని ఈ కిలో రెండు రూపాయల బియ్యం పథకానికి కష్టకాలం దాపురించినట్లుంది, ఈ సంవత్సరం పంపకానికి సరిపొయ్యే బియ్యం ప్రభుత్వం సేకరించగలిగేట్టులేదు. విద్యుచ్ఛక్తి కొరతకారణంగా రైసుమిల్లులుపనిచేయనందువల్ల ప్రభుత్వం ఎంత బలాత్కరించినా ససేమిరా పొమ్మంటున్నారు. పైగా మద్దతు ధరకు కూడా దొరికేట్టులేదు. ఎక్కువ ధర పెట్టి అయినా కొనాలి: లేకుంటే కిలో బియ్యం ధర నైనా పెంచాల. మొత్తానికి తెలుగుదేశం ప్రభుత్వ ప్రాణంమీదకు వచ్చివుంది ఈ సమస్య. అయితే పరిష్కారమార్గం కూడా ప్రభుత్వానికి కొత్త కాదనుకోండి. చెప్పాపెట్టకుండా, కాలయాపనద్వారానో, మరొక మార్గానో డిపోల పంపకానికి బియ్యంకోటాలో కోత పెట్టేస్తుంది; ఇరవై ఐదున్నది, పదో పన్నెండో ఇవ్వడంద్వారాను; డిపోలకు సరఫరాచేసి, పల్లెలకు మిగిలించడం ద్వారాను పథకం కొనసాగిస్తున్నామనిపించుకోవచ్చు. యథాప్రకారం ప్రచారానికి వుపయోగించుకోవచ్చు.

కాని మేము ప్రస్తావించదలచింది మధ్యతరగతి ప్రజలు, ముఖ్యంగా వేతనజీవుల దుస్థితినిగూర్చి. కిలో బియ్యం ఐదు రూపాయలు పెట్టి కొనలేక, తినక ఉండలేక, సంసారం గడపలేక వారు సతమతమై పోతున్నారు. హైదరాబాదులో ఆటువంటివారికికూడా ప్రభుత్వం సబ్సిడీ ధరకు మంచిబియ్యం పంపకమయ్యే ఏర్పాటు చేసింది. ఆటువంటి సౌకర్యాన్ని అన్ని పట్టణాలకు విస్తరింపచేయవలసిందిగా కోరుతున్నాము. కేవలం ఓట్లదృష్టితోనే కాకుండా మానవతాదృష్టితో మధ్యతరగతివారి దుర వస్థనుకూడా గమనించవలసిందిగా కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వమే కాదు, కేంద్ర ప్రభుత్వంకూడా ఈ విషయంలో శ్రద్ధ వహించాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

పిజి సెంటర్ గగనకుసుమమేనా?

నెల్లూరుకు పి. జి. సెంటరుకావాలన్న కోర్కె గగనకుసుమంలాగే మిగిలిపో తున్నది; విద్యార్థులు, పౌరులు ఎంత మొత్తుకున్నా రాజకీయనాయకులుగాని, జిల్లా అధికార్లుగాని పట్టించుకోవడమే లేదు. ఎన్ని విజ్ఞప్తులు, ఎన్ని ఆందోళనలు చేసినా, చెవిటివానిముందు శంఖం వూదినట్లేవుంది. నెల్లూరులో నానాటికీ పెరుగుతున్నవి ఎ. సి. థియేటర్లు, బార్‌లు, రెస్టారెంట్‌లు మాత్రమే. విద్యావిషయకంగా ఇతర చిన్న చిన్న పట్టణాలతో పోల్చిచూస్తేమన నింహపురి ఎంత ఆ ధ్వాన్నంగా వున్నదో చెప్పలేము. పి. జి. సెంటరేకాదు; ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు కూడా నెల్లూరుకు అత్యావశ్యకం. రాజకీయ నాయకులకు పదవ్, గెటాప్‌లతోనే సరిపోతున్నది. ప్రజాసమస్యలు వారి చెవికెక్కడం లేదు. కనీసం వచ్చే విద్యాసంవత్సరం

> **గమనిక**
>
> 1-4-1988 ఉగాది ప్రత్యేక సంచిక వెలువరించిన కారణంగా 8-4-1988 సంచిక ప్రచురించ లేదు. కావున ఈ వారం 60 ఏళ్ళ క్రితం ఈ వారం విశేషాలు లేవు. పాఠకులు గమనించ ప్రార్థన.

నుండిఅయినా నెల్లూరులో పి.జి. సెంటరు ప్రారంభించాలి.

నెల్లూరు -ఒక విద్యార్థి

భూకంపం వివరాలుకావాలి

మొన్న 22 తేది వేకువన నెల్లూరీయులను భయభ్రాంతులను చేసిన భూకంపం గురించి శాస్త్రజ్ఞులు, ప్రభుత్వంవారు వివరాలు ప్రకటించాలి. అసలే వరదలు, తుఫానులతో దిక్కుతప్పిపోయివున్న నెల్లూరు జిల్లాకు ఇది గోరుచుట్టుమీద రోకటిపోటు వలె వుంది. ప్రతిఏటా క్రమం తప్పకుండా తుఫానులు ఈ జిల్లామీదనే విరుచుకు పడుతుండడానికి కారణాలేమిటో వాతావరణ పరిశోధకులు ఇప్పటికీ కనుక్కో లేదు. పైగా ఇప్పుడు భూకంపం; దీనికి కారణం ఏమిటి? షార్ కేంద్రం, సోమశిల ప్రాజెక్టువంటివాటికి ముందుముందు భూకంపాలవల్ల నష్టంకలిగే ప్రమాదం వుందా? వెంటనే శాస్త్రవేత్తలను పిలిపించి పరిశోధనలు జరిపించాలి.

నెల్లూరు -భట్టారం పట్టాభిరామయ్య

ఎంత అపకాశవాదం

బి జె పీయులు ఒకవైపు ఎన్టీఆర్ అవివేక రాజకీయ ధోరణిని విమర్శిస్తూనే, మరొకవైపు అవినీతితో కుళ్ళిపోయిన తెలుగుదేశం పార్టీకి కొమ్ముకాయడం వచ్చి అవకాశవాదంకాక మరేమిటి? నిర్మాణాత్మక వ్యూహం లేకుండా, సీటుస్థాయి ఎత్తుగడలతో ప్రతిపక్షాలు ప్రజలనుకూడా వక్రమార్గం పట్టిస్తున్నాయి. ఈ ప్రతిపక్షాల వరివర్తన సమర్థించరాదు.

బుచ్చి -వేల్పుల రామయ్య

స్పీడ్ బ్రేకర్లు చంపుతున్నాయి

బాలాజీనగర్ మెయిన్‌రోడ్డులో ఇటీవల కొత్తగా వేసిన స్పీడ్ బ్రేకర్లు వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించి జనాన్ని చంపుకుని తింటున్నాయి. మున్సిపాల్టీవారు ఏ కొలతలతో వేశారోగాని, స్పీడ్ బ్రేకర్లు చిన్నసైజు అడుగులంత వున్నాయి. పీటి [illegible] బాలాజీ నగరేను [illegible]

రోగులు, గర్భిణీస్త్రీలు, వసిపిల్లలకు ప్రాణాంతకంగా వున్నాయి. [illegible] మునిసిపాలిటీ వృత్తుత్వ కాకూడదు.

నెల్లూరు -కె. ఎస్. [illegible]

ఊరికి దూరంగా చౌకదుకాణం

కావలి రామమూర్తిపేట చౌకధరల దుకాణం పేటకు నాలుగు కిలోమీటర్ల దూరంలోవుంది. రిక్షాలోపోయి తెచ్చుకో వాల్సిందే "రేషన్" దుకాణం ప్రజలు అనేక పేదలు [illegible] దుకాణాన్ని పేటలోకి మార్చి, అధికారులుకూడా పావులసిన్ఛాం ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల అధికారికి మా మనవి.

కావలి -రామమూర్తిపేట పౌరులు

జనవాణి

Surya Institute of Mathematics
21-73 Balaji Nagar. Nellore-2.
Summer Courses for Students getting promoted to 10 th class commence on 24-4-88.
1. Advance course in X class Maths
2. Through revision IX class Maths.
S. Suryaprakasa Rao
Rtd. Headmaster.

ఇండ్లప్లాట్లు అమ్మబడును

D. T. P. హైదరాబాదు వారిచే అప్రూవ్ కాబడిన (L. P. No. 326/27, R. E. No. Date 12-6-87) నెల్లూరులోని శ్రీ స్వామి అయ్యప్ప వారి దేవస్థానము వెనుక శ్రీ తల్పగిరి కాలని ప్రక్కన 100 ప్లాట్లలో మిగిలిన 13 ప్లాట్లు మాత్రము వున్నవి కావలసినవారు ఈ క్రింది వారిని సంప్రదించండి.

1) శ్రీ ఎ. పెంచలయ్య
ఫుడ్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ వెల్‌ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ - నెల్లూరు

2) శ్రీ వి. రాఘయ్య
C/o. నిర్మల బార్ అండ్ రెస్టారెంట్
ఆర్. ఆర్. వీధి - నెల్లూరు.

శ్రీ పెనుశిల నరసింహస్వామివారి దేవస్థానం
పెంచలకోన-రాపూరు మండలం-నెల్లూరు జిల్లా.

వేలంపాట ప్రకటన

నెల్లూరు జిల్లా, రాపూరు మండలం పెంచలకోనలో వేంచేసియున్న శ్రీ పెనుశిల నరసింహస్వామివారి దేవస్థానం

బాబూకు ఈ క్రింద వివరించిన బహిరంగ వేలంపాటలు 14-4-88 ఉదయం 11-00 గం॥ సదరు దేవాలయం వద్ద జరుగును. కాలపరిమితి తే 15-4-88 ది నుండి తే 18-6-88 ది వరకు.

1) తలనీలాలు వసూలుచేసుకునే హక్కు

పాటలో పాల్గొనువారు రూ. 1000 లు ప్రథమ ధరావత్తు చెల్లించవలయును. పాటపూర్తయిన వెంటనే అందుపాటదారు ప్రథమ ధరావత్తు రూ. 1000/-లు గాక పాట మొత్తములో 1/4 వంతు సొమ్ము చెల్లించవలెను. మిగత 3/4 వంతు సొమ్మును 30-4-88 ది లోపల చెల్లించవలయును. దేవస్థానమునకు బకాయి వున్నవారిపరును పాటలలో పాల్గొనరాదు. సదరు పాటను హైదరాబాదు ఎండోమెంట్సు డిపార్టుమెంటు కమీషనరుగారి ఆమోదముకు లోబడి జరుపబడును. మిగతా పాట షరతులను దేవస్థానం ఆఫీసు నుండిగాని, పాట సమయమందుగాని, తెలిసికొనవచ్చును.

పెంచలకోన
7-4-88

యం. పెంచలయ్య, B.A.,
కార్యనిర్వహణాధికారి.

ఓటు వేసినకాటు



నర్సింహారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. పల్లెల్లో కులాల వారిగా, మతాల వారిగా నిలువు చీలికలు, అడ్డ చీలికలు వేస్తున్నారాయన. ఓటర్ల లిస్టు పట్టుకుని కూర్చున్నారు. ఎలక్షన్లు నాలుగైదు రోజుల్లో జరగబోతున్నాయి. ప్రచారం మూడు రోజుల్లో ముగుస్తుంది. ఓటర్లను ఎట్లా మలచుకోవాలో లెక్కలు వేస్తున్నారు.

లెక్కల్లో ఓటర్ల లిస్టు మొత్తం ఓటర్లు రెండువేల ఐదొందల దెబ్బై. ఇప్పుడు ఊర్లో ఉంటున్నది రెండువేల నాలుగొందలకి మించదు. రెండు హరిజనవాడల్లో కలిపి ఎనిమిదొందల ఓట్లు, ఎస్సీల ఓట్లు ఉంటాయి. ముస్లిం ఓటర్లు రెండొందలు. రెడ్లవి మూడొందలు. బ్రాహ్మణులవి ఓ మూడొందలు. బలిజ, కమ్మనాయుళ్ళవి రెండొందలు. సాలెవాళ్లవి ఓ వంద. మిగతావి చిల్లరమల్లర. రెండు హరిజనవాడల్నీ, ముస్లిం ఓట్లని సాలిడ్‌గా రాబట్టుకుంటే గెలుపు తనదే. రెండు హరిజనవాడలమీద ఓ పదివేలు, మిగతావాళ్ల మీద మరో పదివేలూ ఖర్చుపెడితే సరిపోతుందని అనుకున్నారు నర్సింహారెడ్డి.

అవతలిపార్టీ వాళ్ళు మొదటి నుంచి పుల్లయ్యని పోటీకి పెట్టి, ఎస్సీలు, ముస్లిం ఓట్లను గుత్తగా పడేసుకోవాలని చూస్తున్నారు. ఆ కుటుంబం కాంగ్రెసు వాళ్ళ మీద కసితో ఉంది.

ఇది కథకాదు!

పుల్లయ్యను రంగంలోకి దించింది. హరిజనులు, ఎస్సీలు, ముస్లింలు సామాన్యంగా కాంగ్రెసుకు వేస్తుంటారు. ఈసారి కూడా అలాగే జరిగి వుండేదేమోగానీ, నర్సింహారెడ్డి ఈసారి కాంగ్రెసులో లేరు. అందుకే పకడ్బందీగా ఓట్లు కొనాలని నిశ్చయించుకున్నారు.

రెండు హరిజన వాడలకీ పుల్లయ్య మాటంటే తిరుగులేదు. పుల్లయ్య నర్సింహారెడ్డికి నమ్మినబంటు. రెడ్ల లో మెజారిటీ తనవైపే ఉన్నారు. రంగారెడ్డికి పెద్దగా నమ్మకం లేకపోయినా శక్తి లేదు కనుక ఏటు చూసినా గెలుపు తనదేనని ధీమాగా ఉన్నారు నర్సింహారెడ్డి.

పంపకం రాత్రి రానేవచ్చింది. పుల్లయ్య డబ్బు కట్టల్తో హరిజనవాడకు బయల్దేరాడు. తెల్లవారేసరికి డబ్బు పంపకం పూర్తయింది. పోలింగ్ సజావుగా జరిగిపోయింది. మరునాడే ఎలక్షన్లు. ఊరంతా వేడెక్కినా నిశ్శబ్దంగా, బూడిద కప్పిన అగ్నిపర్వతంలా ఉంది.

ఎన్నికలు జరిగాయి. పుల్లయ్య ఎనభై ఓట్ల తేడాతో నర్సింహారెడ్డిని ఓడించాడు. ఊరంతా విస్తుపోయింది. తన లెక్కలెలా తారుమారయ్యాయో తెలీక తల పట్టుక్కూర్చున్నాడు నర్సింహారెడ్డి. తన వాకిటిలో దగ్గరుండి పుల్లయ్యచేత ఊరువాడా తిరిగి డబ్బు పంపిణీ చేయించారు. అనూహ్యంగా, అనివార్యంగా, పుల్లయ్య గెలుపు నర్సింహారెడ్డిని క్రుంగదీసింది. పగ, ప్రతీకార జ్వాలలు రేగాయి. ముప్పయ్యేళ్ళ పెత్తనం తన కుటుంబంనుంచి హరిజనవాడికి వెళ్ళిపోతుందే చూస్తూ ఊరుకోకూడదనుకున్నాడు నర్సింహారెడ్డి.

ఎన్నికలైన మూడోరోజుకి పుల్లయ్య

—తరువాయి 8వ పేజీలో

కావలి డివిజన్ సర్పంచ్‌లు

18 మండలాలు 303 పంచాయితీలు

కోవూరు మండలం

పెళ్లేపాళెం: రవూరు ఆదిశేషయ్య; గంగవరం: గర్తా చంద్రయ్య; జనమడుగు: అల్లారెడ్డి దశరథరామిరెడ్డి; కోవూరు: అత్తిపల్లి సుందరరామిరెడ్డి, లేగుంటపాడు: జెట్టి బలరామిరెడ్డి; మోడెగుంట: పాటూరు ప్రసాద్; పడుగుపాడు: కాటంరెడ్డి రామచంద్రారెడ్డి; పోతిరెడ్డిపాళెం: నలుబోలు వీరరాఘవరెడ్డి; పాటూరు: లక్ష్మీశేఖరరెడ్డి; వేగూరు వి. భాస్కరనాయుడు.

అల్లూరు మండలం

అల్లూరు: ఎం. అశోక్ కుమార్ రెడ్డి; బట్రకాగొల్లు: రాయి మస్తానయ్య; బీరంగుంట: పొన్నలగుంట పోలయ్య; ఇస్కపల్లి గొల్లపల్లి: తోట్రెడ్డి రమణారెడ్డి; గ్రద్దగుంట: ఎన్. ప్రకాశం; ఇందుపూరు: పేలూరు భవానీశంకరరెడ్డి; ఇస్కపల్లి: కొండూరు బోడిపోలయ్య; నార్త్ ఆములూరు: కొన్నా శీనయ్య; నార్త్ మోపూరు: ఎరబోలు హరిప్రసాద్ రెడ్డి; పురిణి: దేవిరెడ్డి దశరథరామిరెడ్డి; సింగపేట: పొన్నలూరు చంద్రారెడ్డి; వలిపెర్ల: చేపూరి కోటయ్య; వెస్ట్‌గోగులపల్లి: వలవేటి వెంకయ్య.

కొడవలూరు మండలం

ఆల్లూరుపాడు: బి. గిరిధరరెడ్డి; ఎనమదాల: ఎస్. నందకుమారరెడ్డి; బొడ్డువారిపాళెం: కె. అమరనాధరెడ్డి; దక్షిణహరిజనవాడ: వి. పురుషోత్తం; దామేగుంట: కాళ్ల వెంకటసుబ్బయ్య; గండవరం: ఎం. నరసారెడ్డి; గండవరంనౌత్: ఎం. చంద్రశేఖరరెడ్డి; గుండాలమ్మపాళెం: పి. సురేంద్రమోహన్ రెడ్డి; కమ్మపాళెం: గరికె శీనసుబ్బయ్య; కొడవలూరు: ఒట్టూరు సుబ్బరామయ్య; కొత్తవంగల్లు: చక్కా మాలకొండయ్య; మానేగుంటపాడు: పాలిచెర్ల జనార్దనరెడ్డి; మిక్కిలింపేట: పులి వెంకటసుబ్బయ్య; నాయుడుపాళెం: రేపూరి చిన్నయ్య; నార్త్ రాజుపాళెం: ఇ. శ్రీధరరెడ్డి; పెయ్యలపాళెం: గండవరపు ప్రభాకరరెడ్డి; రామన్నపాళెం: పెళ్ళకూరు ప్రభాకరరెడ్డి; తలమంచి: యరటోలు సుబ్రహ్మణ్యం; వెంకన్నపాళెం: వై. పెంచలయ్య; యల్లాయపాళెం: జి. బాలకృష్ణారెడ్డి.

విడవలూరు మండలం

అలగానిపాడు: పాల్చూరు కమలాకర్ రెడ్డి; అన్నారెడ్డిపాళెం: మాదపర్తి పోలయ్య; చౌకిచర్ల: ఎల్లు రమణయ్య; దంపూరు: యరమాకల వెంకటరమణారెడ్డి; దండిగుంట: కాగొల్లు సుబ్బయ్య; ఊచ్చి: అదాల వెంకటరమణయ్య; ముదివర్తి: కోడూరు ప్రభాకరరెడ్డి; పార్లపల్లి: బద్వేలు ఆదిశేషారెడ్డి; రామచంద్రాపురం: ఊటుకూరు గోవిందయ్య; రామతీర్థం: కాటంరెడ్డి గోపాలరెడ్డి; ఊటుకూరు: రామిరెడ్డి రామచంద్రారెడ్డి; పరిణి: నూకలపాటి వెంకటరెడ్డి; వావిళ్ల: కొండూరు సుబ్బారెడ్డి; విడవలూరు: కామరగిరి సుబ్రహ్మణ్యం;

బుచ్చిరెడ్డిపాళెం మండలం

బుచ్చిరెడ్డిపాళెం: మేనకూరు బాలకృష్ణారెడ్డి; బెల్లాయపాళెం: పొంద్ల వెంకయ్య; దామరమడుగు: మోడేగుంట రమణయ్య; ఇస్కపాళెం: దేవెళ్ళ కమలాకర్ రెడ్డి; కలయుకాగొల్లు: బీమల రాధాకృష్ణయ్య; కట్టుబడిపాళెం: వై. వెంకటరత్నం; మినగల్లు: కాటంరెడ్డి గోపాలరెడ్డి; మునులపూడి: డి. కోటారెడ్డి; నాగమాంబాపురం: శనివర్తి పెదశీనయ్య; పంచేడు: పి. కృష్ణారెడ్డి; పెనుబల్లి: ములాల గురునాథం; రేబాల: పోకంరెడ్డి శ్రీనివాసులురెడ్డి; సర్వేపల్లి: వి. ప్రసాద్‌నాయుడు; జొన్నవాడ: రాగాల రమణయ్య. నాగాయగుంట: జి.కొండయ్య

ఇందుకూరుపేట బిట్-2 గ్రామపంచాయితి

టెండరు ప్రకటన

1988-89 సంవత్సరమునకుగాను యిందుకూరుపేట బిట్-2 (కొత్తూరు) గ్రామపంచాయితీకి దఫాలవారీగా ఈ క్రింద తెల్పిన సామానులు సరఫరా చేయుటకుగాను అర్హతగల్గు డీలర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరులో పాల్గొనదలచినవారు ఆయా అంశములకు ఎదురుగా తెల్పిన ధరావత్తు మొత్తము చెల్లించి టెండరులో పాల్గొనవలసినది. సదరు టెండర్లు యిందుకూరుపేట బిట్-2 గ్రామపంచాయితి కార్యాలయమునందు 20-4-88 తేది సాయంత్రం 4 గం॥ వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

సరఫరా చేయవలసిన సామానులు	ధరావత్తు
1) వీధి విద్యుద్దీపముల స్పేరు పార్టులు (ఫిలిప్స్-క్రాంప్టన్ కంపెనీలకు ప్రాధాన్యత ఇవ్వబడును)	50/-
2) పొంప్ హౌసు పంపుల స్పేరు పార్టులు	50/-
3) స్టేషనరీ సామానులు	25/-
4) పబ్లిక్ హెల్త్ స్వీపరు దుస్తులు వగైరా	10/-
5) పబ్లిక్ హెల్త్ నిర్వహణ పరికరములు	10/-
6) L. F. పుస్తకములు, ఫారములు	5/-
7) పోల్స్ మరియు ఇనుప కుర్చీలు (గ్రామ మరియు ఇతర అలైక్ కంపెనీలు)	60/-

పి. రామసుబ్బారెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

నెల్లూరులో టెలిఫోన్ల దుస్థితి

రాంగ్ నెంబర్లు-అబందర బిల్లులు!

టెలిఫోను కలిగివుండడం ఎంత సౌకర్యమో, ఈ రోజుల్లో అంత శాపమా అని కూడా అనిపిస్తున్నది. ఆటోమేటిక్ ఎక్స్చేంజి రాకముందు ఆపరేటర్ల అలక్ష్యంతో ఎంత బాధపడవలసివచ్చిందో; ఆటోమేటిక్ ఎక్స్చేంజి, దానితోపాటు ఎస్.టి.డి. సౌకర్యం కలిగిన నేడు రాంగ్ నంబర్లతో, అలవిగాని బిల్లుల భారంతో అంతకంటే ఎక్కువగా దురవస్థలపాలు గావలసివస్తున్నది. ఎస్.టి.డి. పెట్టుకున్నవారు కొంతకాలమైన తర్వాత వేలకు వేలకు వచ్చే బిల్లులకు భయపడిపోయి, చెల్లించలేక ఆ సౌకర్యాన్ని రద్దు చేసుకొంటున్నారు. కొందరైతే టెలిఫోన్ ఎక్కువకాలం ఆర్డరులో వుండకపోవడం, ఒకనంబర్ కావలిస్తే నాలుగైదుసార్లు డయల్ చేయవలసిరావడం, ఫోను ఒక నిమిషంలో బాగుండడం మరు నిమిషంలో చెడిపోవడం, రాంగ్ నంబర్లు రావడం, అనుకున్న దానికంటే బిల్లులు అధిక మొత్తంతో రావడం... ఈ అన్ని కారణాలవల్ల కొందరు వినియోగదారులు విరక్తి చెందుతున్నారు. కొందరైతే అసలు టెలిఫోన్ తీసేసుకొంటున్నారు.

ఎస్.టి.డి., ట్రంకాల్సు బిల్లులు సంబంధించి వినియోగదార్లలో ఒక పెద్ద అపోహకూడా వుంది. ఒకరివాళ్ళు ఇంకొకరి నెత్తిన పడుతున్నాయని, అది టెలిఫోన్ సిబ్బందికి తెలిసే జరుగుతున్నదా అనుకుంటున్నారు. ఇది నిజంకాకపోవచ్చు; కానిఇటువంటిఅవినీతిపనులు జరుగుతున్నాయనే అపోహమాత్రం తీవ్రంగా వుంది. తమకు సంబంధంలేని నంబర్లు ట్రంక్ కాల్ బిల్లులోవుండి, బిల్లుమొత్తం అధికంగా వున్నా, ఎస్.టి.డి. బిల్లు మామూలుకంటే

నెల్లూరు సంగతులు

అనూహ్యమైనంత ఎక్కువగావుంటే టెలిఫోన్ అధికార్లకు ఫోన్ చేస్తే, బిల్లుకట్టి పిర్యాదు చేయండి; విచారించి తప్పువుంటే సవరిస్తాం అని చెప్తారు. విచారణలేదు సవరణలేదు, చచ్చినట్లు ఎంత మొత్తమైనాకట్టి తెంపలేసుకోవలసి వస్తున్నది. ఒక్క విధంగాకాదు; అన్నివిధాలుగా టెలిఫోన్ వినియోగదార్లు టెలిఫోన్ బాధితులుగా తయారయ్యారు. టెలిఫోన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరు ఇదేంనిరాకాయా అనుకోవలసివస్తున్నది.

—తరువాయి 8వ పేజీలో

మద్రాసులో హాస్టలు వసతి

మద్రాసులో చదువుతున్న నెల్లూరు విద్యార్థులకు ఇంటి వాతావరణాన్ని మరిపించే చదువు, రుచి కల్గిన భోజనం, వేడినీటి సౌకర్యం, వైద్యసదుపాయం చక్కటి గాలి, వెలుతురునిచ్చే విశాలమైన గదులు, ట్యూషను సౌకర్యం అన్ని వసతులూ కలిగిన హాస్టలు. సీట్లు పరిమితం, వెంటనే సంప్రదించండి.

వి. రాజగోపాలరెడ్డి
18, దొరస్వామి రోడ్డు
పనగల్ పార్కు సమీపం
టి. నగర్, మద్రాసు-600017

LKG UKG పిల్లలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకొనబడును.

ఏ పార్టీకి పెద్దగా తరుగు లేదు, మెరుగూ లేదు!

రెండువారాలపాటు జిల్లా రాజకీయాలను అట్టుడికించిన మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికలు జరిగి ముగిశాయి. ఎన్నికల ప్రక్రియలో అనుకోని మలుపు [illegible] ఎవ్వరూ ఊహించని [illegible] పదవులకోసం ఎమ్మెల్యేలు, మండలాధీశులు, నాయకులువడిన పాట్లు అన్నిన్ని కావు; ఈ ఉపాధ్యక్షులు లేకుంటే జిల్లా రాజకీయాలే స్తంభించి పోయినట్లు పోరాడారు, అన్ని పార్టీల నాయకులు.

ఎమ్మెల్యేలలో కూడా సర్వేపల్లి శ్రీ ఈదూరు రామకృష్ణారెడ్డి, రాపూరు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి వరిన రవన, పన్నిన పన్నాగాలు, చేసిన కృషి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. మొత్తం 46 మండలాలలో పెద్దగా ప్రమేయమున్న ముత్తుకూరు, పొదలకూరు మండల ఎన్నికలే ఇవే రంజుగా జరిగాయి.

ముత్తుకూరు మండలంలో రామకృష్ణారెడ్డి సామ దాన భేద దండోపాయాలన్నీ ప్రయోగించారు. ఎన్నికరోజు కాంగ్రెస్ సర్పంచ్‌లు ఓటింగుకురాకుండా చేయడానికి మూడు దారులలో తెలుగు పార్టీలను నిలబెట్టారట. వెంకటాచలంమీదుగా వస్తున్న కాంగ్రెస్ కార్లకు రెండెద్దులబండి అడ్డం పెట్టబోయారట. సమావేశం సమయంలో సర్పంచ్‌లను కొట్టి, లాక్కుపోవడానికి ప్రయత్నించారట. ఈ వర్గంలో రామకృష్ణారెడ్డికి కూడా దెబ్బలు జరిగినట్లుంది. ఇంత చేసినా పాపం ఎమ్మెల్యే అభ్యర్థి ని ఓట్ల తేడాతో ఓడిపోయారు. పల్లాడు సర్పంచ్ శ్రీ దుష్యంత [illegible] రామచంద్రారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెల్చారు. గూడూరు ఎమ్మెల్యే శ్రీ దుర్గాప్రసాద్‌ను ప్రత్యేకంగా పిల్చి, ఇక్కడ ఓటు వేయించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

పొదలకూరులో తెలుగుదేశం విజయ

> మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికలు-
> ఒక పరిశీలన

నికి క్రెడిట్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ దేగా నారసింహారెడ్డి క్లెయిం చేసినా, కాయకష్టం రామనారాయణరెడ్డిదే! సర్పంచ్ లందరికీ తానే స్వయంగా బాడీగార్డులాగా వ్యవహరించి, అంకయ్యగౌడ్ అంగబలాన్నుంచి రక్షించి, గెల్పించుకున్నాడు.

కాంగ్రెస్ నాయక త్రయం జె.రా.రె., గు.రా.రె., జె.కె.లకు వెంక్రటుకవాసిలో అప్రతిష్ట ప్రమాదం తప్పించింది ఇందుకూరుపేట. బలాబలాలు సరిసమానం కావడంతో టాస్‌లో కో-ఆప్టెడ్ మెంబర్ దుబ్బ [illegible] తెచ్చుకొని గంగపట్నం సర్పంచ్ శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడుగా గెల్చారు. జగదేవిపేట సర్పంచ్‌ను కాంగ్రెస్ పదవలో కూర్చోబెట్టి జె.కె. తన పరువు నిల్పుకున్నా, జెడ్‌పి వారి రామచంద్రారెడ్డిగారు మాత్రం కుడితిపాళెం సర్పంచ్ జారిపోవడంతో ఓన్నంతన తప్పించుకోలేక పోయారు. లేబూరు సర్పంచ్ శ్రీ రామానుజులరెడ్డి ప్రవర్తన అనాగరికంగా వున్నది.

బుచ్చిలో సి.పి.ఎం. ఎమ్మెల్యే శ్రీ జక్కా వెంకయ్యచేత కాంగ్రెస్ అభ్యర్థిని ప్రతిపాదింపచేసి, మేనకూరు బాలకృష్ణారెడ్డి ప్రతిష్ట పెంచుకున్నాడు. పంచాయతీ రాజకీయాలంటే తనకు పట్టింపులేదని ఎంత చెప్పినప్పటికీ, జెడ్‌పి వారి పాపిరెడ్డిగారికి అవమానం కల్గించే ఓటమి కాదా ఇది? పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారు చివరి నిముషంలో 'విశాలహృదయం'తో వ్యవహరించి, తన కుమారుడు శ్రీ పెళ్లకూరు ప్రభాకర రెడ్డిని రంగంలోనుంచి తప్పించి, కొడవలూరును శివయ్య సేనకు ఇప్పించాడు. ఎంతైనా శ్రీ రంగయ్య, రామచంద్రయ్యకు మాజీ శిష్యుడు కదా!

సంగంలో ఇద్దరు డాక్టర్ల వైరం ఉపా

-తరువాయి 12 వ పేజీలో



నెల్లూరు టవున్‌హాలులో మార్చి 20 నుండి 26 తేదీవరకు యల్లంరాజు శ్రీ నివాసరావు రామాయణంపై ప్రవచనించారు. మొదటిరోజు వేదికపైన ఎడమనుండి వరుసగా-దుగ్గిరెడ్డి వెంకటరమణయ్య, మద్దాలి మల్లికార్జునరావు, పంగాన్నూరు జానకిరామయ్య, ఓవర్సు శ్రీనివాసరావు.

కొడవలూరుకు జూనియర్ కాలేజి కావాలి!

మండల కేంద్రమైన కొడవలూరులో జూనియర్ కాలేజి లేదు; మండలాలు ఏర్పాటుచేస్తే ప్రజల గుమ్మందగ్గిరికే సకల సౌకర్యాలు నడిచివస్తాయని బాకాలూదిన ప్రభుత్వం మిన్నకున్నది. మండలాలు వచ్చినా మాకు ఒరిగిందేమిటన్నది ప్రజల ప్రశ్న.

కొడవలూరుమండలంలో కొడవలూరు, నార్తురాజుపాళెం, యల్లాయపాళెం, గండవరంలలో కలిసి నాలుగు హైస్కూళ్ళు వున్నాయి; తలమంచి, పద్మనాభునిసత్రం, గుండాలమ్మపాలెం, మానేగుంటపాడు, కొత్తవంగల్లులలో అయిదు ప్రైమరీ పాఠశాలలున్నాయి. వీరంతా హైస్కూలు చదువు పూర్తిచేసినా కాలేజీలో చేరడానికి నానాతంటాలుగా వుంది. కాబట్టి కొడవలూరులో జూనియర్ కాలేజి పెడితే ఈ విద్యార్థులందరికీ సౌకర్యంగా వుంటుందని, ప్రసాద్ థియేటర్ దగ్గర ఇందుకు అనువైన స్థలంకూడా వున్నదని, వెంటనే వచ్చే విద్యాసంవత్సరంలో కాలేజి ఏర్పాటు చెయ్యాలని కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ ఎస్. శ్రీనివాసులు కోరుతున్నారు.

జిల్లా వార్తలు

గూడూరు బడి ఉత్సవం

గూడూరు డి.ఎస్.ఆర్. పురపాలక వున్నత పాఠశాల వార్షికోత్సవం 23 తేదీ జరిగింది. పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శ్రీ వై. రామారావు అధ్యక్షత వహించారు. డాక్టరు సి. జనార్ధనరెడ్డి ముఖ్య అతిథి; మున్సిపల్ కమీషనర్ శ్రీ ఎం.జి. ముస్తఫాషరీఫ్, కౌన్సిలర్ శ్రీ యల్లసిరి గోపాలరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ నువ్వూరు మోహన్‌రెడ్డి ప్రసంగించారు. మున్సిపల్

—తరువాయి 12 వ పేజీలో

ఆశయాలు ఘనంగావున్నాయి- ఆచరణలోనే వెల్లికలపడ్డారు!

కావలి మునిసిపల్ కౌన్సిల్ ఏడాది చరిత్రను సింహావలోకనం చేయబోతే ఎటుచూసినా పెదవి విరుపులు, పదే పదే నిట్టూర్పులు తప్ప సంతృప్తి పలికేలు ఒక్కటంటే ఒక్కటి కన్పించడంలేదు. చైర్మన్ డాక్టర్ ప్రభాకరనాయుడు చాలా ఉత్సాహంతో, ఎంతో ఆదర్శాలతో పదవి చేపట్టాడు. కావలిటౌనును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని, మునిసిపాలిటీ నిర్వహణలో, పరిపాలనలో అవినీతికి తావులేకుండా చేస్తానని పదేపదే చెప్పేవాడు.

కానీ ఆయన కన్నకలలేవీ ఫలించలేదీ ఏడాదికాలంలో. ప్రభాకరనాయుడు తెలుగుదేశం చైర్మన్. కాని కౌన్సిల్‌లో ఆయనకు మెజారిటీలేదు. కాంగ్రెస్‌ది సంఖ్యాబలం. పైగా కాంగ్రెస్ కౌన్సిలర్లంతా మాజీ మానాదిరెడ్డిగారి శివాజ్ఞను పాటించి ఒకేమాటపై నిలబడివున్నారు. వున్న 12 మంది దేశం కౌన్సిలర్లలో పన్నెండు చీలికలు; పన్నెండు ముఖాలు. పాపం చైర్మన్ పైకి ఎంతో తెలుగు మేకపోతు

> కావలి మునిసిపాలిటీ
> వార్షికోత్సవ సమీక్ష

గాంభీర్యం ప్రదర్శించినా, లోలోపల కాంగ్రెస్ శరణంగచ్ఛామి అనక తప్పదం లేదు. ఏపని చేయాలన్నా అందర్నీ సర్దుకునిపోక తప్పనిపరిస్థితి. ఎక్కడికక్కడ ఎప్పటికప్పుడు రాజీపడుతూ పనిచేయాల్సి రావడంతో ప్రభాకరనాయుడు ప్రతిభ నిర్వీర్యమైపోయింది.

ఏదో చెయ్యాలనే ఉత్సాహంతో కలెక్టర్‌ను మంచి చేసుకొని క్రాంతి పథం క్రింద నిధులు సంపాదించి వాటాక్రింద 13 లక్షల మున్సిపల్ డబ్బు ఖర్చు చేయడం అందరి తిట్లకూ ఆస్కారం కల్గించింది. అప్పుడు మొదలు పెట్టిన పనులేవీ పూర్తికాకుండా నిల్చిపోవడం మరీ బాధాకరం.

టీచర్ల నియామకంలో కౌన్సిల్‌లోని ఇరువర్గాల వారు పరస్పర నిందారోపణలతోనే కాలక్షేపం చేయడం, విద్యార్థుల తల్లి దండ్రులనుంచి విమర్శలకు తావిస్తూంది. ఐదేళ్ల నుంచి టీచర్లులేకుండా పిల్లల చదువులేమి కావాలి? పారిశుద్ధ్య పని వారి సంగతి అంతే. కొత్తవారిని నియమించరు; వున్నవారిపై అదుపులేదు. ఫలితం రోడ్లలో పేరుకుపోతున్నచెత్త ముడుగు కంపుతో దోమల ఫ్యాక్టరీలుగా తయారైవున్న సైడుకాలువలు. చెత్త ఎత్తడానికి రెండు ట్రాక్టర్లుంటే, అప్పటికి వాటి ఖరీదుకు మించి రిపేరుఖర్చు పెట్టాము. పైగా బాడుగ ట్రాక్టర్‌కోసం ఎవా 20 వేలు వెచ్చించారు.

ఎండాకాలం ఇంకా పూర్తిగా రాలేదు. అప్పుడే వెంగళరావునగర్, [illegible] ప్రాంతాలలో త్రాగేనీళ్ళకు కటకట; ఆఫీసు సిబ్బందిని పట్టాపాలంటే ఐదువు పదునిదే జాగిరం కదలడంలేదన్నమాట సర్వత్రా విన్పిస్తూంది. కౌన్సిలర్లకూ ముడుపులు చెల్లించాల్సిన దుర్గతి అప్పుడప్పుడూ

తరువాయి 6 వ పేజీలో

M
మహేష్ కోచింగ్ సెంటర్
అనిత థియేటర్ ప్రక్కన
నెల్లూరు-3. ఫోన్ : 3021
ఇంజనీరింగ్ మెడికల్ & పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌కు కాలేజి లెక్చరర్లచే విద్యాబోధన. మా సంస్థలో శిక్షణ పొంది మీరు ర్యాంకు పొందవచ్చును. భోజన వసతి సదుపాయములు కలవు. ఫీజులు తక్కువ ఫలితం ఎక్కువ EAMCET క్లాసులు 10వ తేదీన, పాలిటెక్నిక్ క్లాసులు 15 తేదీన ప్రారంభం. సీనియర్ ఇంటరుకు అన్ని సబ్జెక్టులలో కోచింగ్.
Note: SSC విద్యార్థులు. విద్యార్థినులు పినాకిని రెసిడెన్షియల్ జూనియర్ కాలేజిలో సీటు రిజర్వు చేసుకొనవచ్చును ప్రాస్పెక్టస్ రు. 15/-లు వివరములకు వెంటనే మా ఆఫీసులో సంప్రదించండి.
శ్రీమతి బి. లావణ్య
కరస్పాండెంట్

శ్రీ కామాక్షితాయి దేవైనమః
శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం
(బుచ్చిరెడ్డిపాళెం మండలం)
జొన్నవాడ - నెల్లూరు జిల్లా.

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం మండలము, జొన్నవాడ క్షేత్రమున వేంచేసియున్న శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానమున తే 6-5-88 నుండి తే 16-5-88 ది వరకు జరుగనున్న బ్రహ్మోత్సవములో ఈ క్రింది ఉదహరించిన పనులను చేయుటకు మరియు యీ క్రింది సామానులు సప్లయి చేయుటకు టెండర్లు పిలువబడినవి.

1. దేవస్థానము భవనములకు వెల్లవేయుట. 2. డ్రామాస్టేజి కట్టుట. 3. డ్రామాస్టేజివద్ద జనరేటరు, మైక్‌సెట్ ఏర్పాటు. 4 విద్యుద్దీపాలంకరణ. 5. గ్యాసులైట్లు సప్లయి చేయుట. 6. తెప్ప కట్టుట. 7. బాణాసంచా. 8. షామియానా పందిర్లు. (కళ్యాణమురోజు అనగా తే 15-5-88 ది). 9. 1988-89 సంవత్సరములో దేవస్థానమునకు కావలసిన టిక్కెట్టు పుస్తకములు, వగైరా ప్రింటుచేసి సప్లయి చేయుట 10. బ్రహ్మోత్సవములో క్యాంటీనుకు కావలసిన ప్రొవిజన్సు సప్లయి చేయుట. 11. వంటపాత్రలు, బల్లలు, కుర్చీలు వగైరాలు సప్లయి చేయుట. 12. దేవస్థానమునకు (వెలుపల భాగం) స్నోసెమ్ బయటి పెయింటు వేయుట. 13. రథము తిరిగే రోడ్డు మైనరు రిపేర్లు మరియు కావలసిన గ్రావెలు, మన్నుతోలి చదునుపరచుట.

ప్రతి టెండరుదారు రు. 500/- ధరావత్తు చెల్లించి దేవస్థానము రసీదుతో పాటు వారివారి టెండర్లు ఒక్కొక్క పనికి ఏర్పాటు నిమిత్తము తే 20-4-88 ది సాయంకాలము 4 గంటలలోపల దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారికి దాఖలుచేయవలెను. టెండర్లు ఆదేరోజు సాయంకాలము ఐదు గంటలకు టెండరుదార్ల లేక వారి ఏజంట్లు సమక్షమున తెరువబడి, తక్కువ టెండరుదారు పేరు ప్రకటించబడును.

టెండరు షరతులు పనుల వివరము దేవస్థాన కార్యాలయం పనిచేయు వేళలలో సంప్రదించి పొందవచ్చును.

జొన్నవాడక్షేత్రము, తే 4-4-88 ది.
ఎం. సుబ్బరామయ్య,
కార్యనిర్వహణాధికారి.

నెల్లూరు [illegible] కోర్టులో
O. P. 44 of 88
1. Peter Jayaraj & another
-పిటీషనర్లు

[illegible] -రెస్పాండెంటు

[illegible] ఫైనాన్సు కంపెనీ [illegible] రూ. 14,000/- [illegible] రూ. [illegible] [illegible] పిటీషనర్లు పిటీషను దాఖలు చేసినారు. మీకు ఆక్షేపణ వున్నయెడల 18-4-88 తేది పగలు 10 గంటలకు పై కోర్టులో తెల్పుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

పి. వి. రమణారెడ్డి
పిటీషనర్ల అడ్వొకేటు

నెల్లూరు జిల్లా జడ్జి కోర్టులో
O. P. No. 111/88

1. లాక్లాడు రమణమ్మ
2. లాక్లాడు సీతమ్మ
3. లాక్లాడు వెంకటనాగప్రసాద్
4. లాక్లాడు బాబు
5. లాక్లాడు శ్యామలగౌరి -పిటీషనర్లు

Nil -రెస్పాండెంట్లు

నోటీసు

యిందుమూలముగా తెలియజేయడమేమనగా పైన పేర్కొన్న పిటీషనర్లలో 1 వ పిటీషనరు చనిపోయిన లాక్లాడు రామకృష్ణమనాయుడు భార్యయున్నూ, 2,5 పిటీషనర్లు కుమార్తెలున్నూ, 3,4 పిటీషనర్లు కుమారులు అయివున్నారు. సదరు లాక్లాడు రామకృష్ణమనాయుడు తే 22-7-87 దిన చనిపోయినాడు. సదరు చనిపోయిన లాక్లాడు రామకృష్ణమనాయుడుకి పైన పేర్కొన్న పిటీషనర్లు మాత్రమే వారసులనియు, సదరు చనిపోయిన రామకృష్ణమనాయుడుకి గవర్నమెంటువారిద్వారా రావలసిన బాకీలు మొత్తము సదరు పిటీషనర్లకు మాత్రమే వసూలు చేసుకొను హక్కు కలదనియు, మరియు పిటీషనర్లు మాత్రమే సదరు చనిపోయిన రామకృష్ణమనాయుడుకి వారసులనియు "ఇండియన్ సక్సెషన్ యాక్టు" ప్రకారము పై కోర్టునందు సక్సెషన్ సర్టిఫికేటుజారీచేయమని పిటీషను దాఖలు చేసుకొనియున్నారు. సదరు పిటీషను తే 30-4-88 దికి వాయిదా వున్నది. ఎవరికైనా ఆక్షేపణలు వున్నయెడల పై తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టునందు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవచ్చును అని తెలియజేయడమైనది.

కలగట్ల కోటేశ్వరరావు
పిటీషనర్ల అడ్వొకేటు
గూడూరు.

టెండరు ప్రకటన

నెల్లూరు మండలము నారాయణరెడ్డిపేట గ్రామపంచాయితీకి తే 31-3-89 వరకు 4 [illegible] 40-W. [illegible], [illegible], [illegible] M.V. [illegible], [illegible] వగైరా [illegible] గొట్టపు [illegible] [illegible] రూ 30-00 లు చెల్లించవలెను. తే 20-4-88 దిన మధ్యాహ్నం 11 గంటలలోపల టెండర్లు అందజేయవలెను. అదే రోజు మధ్యాహ్నం గం 11-30 పైన [illegible] టెండరుదార్ల సమక్షమున టెండర్లు పరిశీలించబడును.

[illegible] సర్పంచ్
నారాయణరెడ్డిపేట

నెల్లూరు ఉద్యమాల విశ్వకర్మ
విశ్వకర్మకుడు

శ్రీ వెంగళరావు

ఉప్పు సత్యాగ్రహం సంస్మరణోత్సవంలో పాల్గొనడానికి కేంద్ర పరిశ్రమల మంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు 14 తేది ఉదయం హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరులో దిగుతున్నారు.

సంస్మరణోత్సవ సందర్భంలో ఆరోజు ఉదయం 8.30 కు ఇందిరాభవన్ నుండి ఊరేగింపు వుంటుంది. ఉప్పుసత్యాగ్రహం మొదటి బృందంలో తొలి సత్యాగ్రహి ఎనభైఏళ్ల యువకుడైన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారుకూడా ఊరేగింపులో నడవా లని వుత్సాహపడుతున్నారు. వెంగళరావుగారు వుపాహారానంతరం బుచ్చిరెడ్డిపాలెంలో జరిగే కాంగ్రెస్ మండలాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సర్పంచుల అభినందనసభలో పాల్గొని వుపన్యసిస్తారు. సాయంత్రం 4 గంటలకు మైపాడు సాగరతీరంలో ఉప్పుసత్యాగ్రహ జ్ఞాపక చిహ్నంగా నిర్మించబడిన స్తూపాన్ని ఆవిష్కరించి, అక్కడ జరిగే సభలో వుపన్యసిస్తారు. సభకు శ్రీ జనార్దనరెడ్డి అధ్యక్షత వహిస్తారు. జీవితులుగావున్న అనాటి సత్యాగ్రహులు సన్మానింపబడతారు. ఊరేగింపుకు ఆను కొంటున్న కార్యక్రమం ఇది.

మాకు తెలిసి ఉప్పు సత్యాగ్రహం చేసినవారిలో ప్రస్తుతం శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, దొడ్ల సుబ్బరామిరెడ్డి, గుద్దేటి సుబ్రహ్మణ్యంగారలు జీవితులుగా వున్నారు. పరిశోధిస్తే జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధులందరూవచ్చి ఈ మహోత్సవంలో పాల్గొని, దానికి స్ఫూర్తిని, శోభను కల్గించగలిగితే సంతోషంగా వుంటుంది.

డాక్టర్ అలెగ్జాండర్

తమిళనాడు గవర్నరు, ఒకప్పటి వి. ఆర్. కాలేజి లెక్చరరు అయిన డాక్టర్ పి. సి. అలెగ్జాండర్ 16 తేది నెల్లూరు వచ్చి ఆ సాయంత్రం వి. ఆర్. కాలేజి అధ్యాపకుల సమావేశంలో వుపన్యసిస్తారట; ఆరాత్రి విందును సేవిస్తారట. అనధికారికంగా తెలిసిన కార్యక్రమం ఇది.

"పలికెడిది భాగవతమట, పలికించెడువాడు రామభద్రుండట" అన్నట్లు ఈ కార్యక్రమంపేరు వి. ఆర్. కాలేజి అధ్యాపకులది; ఏర్పాటు చేసినవాడు సంజీవరెడ్డిగారు। 'రూపవాణి'లో జరగవలసిన కార్యక్రమం ఈ విధంగా రూపాంతరం పొందింది. ఆ తే ప ఇ [illegible], [illegible] వుద్దేశ్యం।

జనార్దనరెడ్డి

కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి రేపు (9 తేది) 14 తేది ఉప్పు సత్యాగ్రహ సంస్మరణ కార్యక్రమ నిర్వహణకోసం నెల్లూరు వస్తున్నారు. ఉ. 11 గంటలకు ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ ముఖ్యుల సమావేశం జరుగుతుంది. సాయంత్రం గుమ్మడి, జె. కె. వర్కర్లందరూ మైపాడుకుపోయి సభాస్థలి, అక్కడ జరగవలసిన ఏర్పాట్లు పరిశీలించి వస్తారట.

జనార్దనరెడ్డి వెంగళరావుగారి బుచ్చి కార్యక్రమంలోకూడా పాల్గొంటారట.

శ్రీనివాసులురెడ్డి

మంత్రిత్వం పోతేపోయిందిగాని నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి పర్యటన కార్యక్రమం అరైవెల్-డిపార్చర్‌లతో గంటలు నిమిషాలతోటి మంత్రి కార్యక్రమంవలెనే వచ్చింది. ఒక్కటిమాత్రమే తేడా-అప్పుడు కార్యక్రమం క్రింద పి. ఎ. సంతకం వుండేది; ఇప్పుడు ఆ స్థానాన్ని గంగాధరం తీసుకున్నాడు.

శ్రీనివాసులురెడ్డి పర్యటన మే నెలలో; ఇప్పుడే ఇస్తే మరచిపోతాడు. నెలాఖరున ప్రకటిస్తాము.

-తరువాత 7 పేజీలో

కొట్టు అమ్మబడును

నెల్లూరు సంతపేటలో ఇనుప అంగళ్లవద్ద షుమారు 37 అంకణముల విస్తీర్ణము గల కొట్టు అమ్మబడును. వివరములకు: అదే ఇంటిలో

బి. లక్ష్మీనారాయణరావు
11/252, సంతపేట. నెల్లూరు-524001

నెల్లూరు 1 వ అ॥ డి॥ ము॥ కోర్టులో
EP 316/86
OS 346/73

M/s Nagamutteswara Money Rolling Co. rep. by M V. Kondaiah. -వాది

[illegible] అనంతరామిరెడ్డి వగైరాలు.
-ప్రతివాది

యీ దిగువన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 11-4-88 పగలు 10 గంటలకు పై కోర్టువారివలన యాలం జరిగించబడును

షెడ్యూలు

నెల్లూరు టవును రామమూర్తినగరులో 1వ ప్రతివాది తాలూకు మున్సిపల్ వార్డు 16 డోరు 486/1 గల మిద్దెయిల్లు పెంకుటిల్లు, కాళీస్థలంనకు హద్దులు.

తూ॥ దువ్వూరు సుందరరామిరెడ్డి యింటి ప్రహరి గోడ, ద॥ క్రిష్ణపట్నం రోడ్డు, ప॥ యీ యింటి ప్రహరీగోడ,

వు॥ కోడూరు రామయ్య ప్రహరిగోడ. యీ హద్దులలో కట్టుబడిగల మిద్దెయిల్లు, పెంకుటిల్లు పెద్దు 14 అంకణములున్నూ, యిందుకు సంబంధించిన కాళీస్థలం 20 అంకణములున్నూ, యీ స్థలంలోవుండు కొంత రాతి బావిన్ని, పడమర వార్శ్వం ప్రహరిగోడయున్నూ యీ యింటికి అమర్చిన తల్పులు, ద్వారబంధములు, కిటికీలు, అలమరలు, ఎలక్ట్రిక్ ఫిటింగులున్నూ, మునిసిపాలిటీవారికి ప్రతివాది చెల్లించవలసిన పన్నులు రు 3820-60 లు బాకాయిబడి యాలం జరుగును.

DHR Value : 20,000-00
Amin Value : 25,000-00

S. V. Sarma
Advocate.

కావలి మున్సిపాలిటీ
(6 వ పేజి తరువ)

తప్పడంలేదు. కొందరు కాంట్రాక్టర్లు కొందరు కౌన్సిలర్లను కొని తమ జేబులో వేసుకున్నట్లే మాట్లాడుతున్నారు. ఈఅప్రతిష్ఠ ఆ కొందరికే పరిమితమౌతుందా?

టౌనుసమస్యల విషయంలో, అభివృద్ధి విషయంలో ఇటు దేశంవారు, అటు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఇద్దరూ శ్రద్ధాసక్తులున్నవారే. రాజకీయభేదాభిప్రాయాలెట్లావున్నా, పనులవిషయంలో వారు ఆసక్తికనబరచడంవల్లనే టౌనులో ఈమాత్రమైనా పనులు జరుగుతున్నాయి. లేకుంటే కౌన్సిల్ బలాబలాదృష్ట్యా ఎప్పుడో ప్రతిష్టంభన ఏర్పడి వుండేది। ఈ ఏడాదిలో మునిసిపాలిటీ లైట్లు, మంచినీళ్ళు, రోడ్లు, మూడు పార్కులనిర్మాణం తదితరాలకు 20 లక్షలు ఖర్చు పెట్టింది. ★



మేన్ ఆఫ్ ది ఇయర్

ఆంధ్రజ్యోతి వారపత్రిక జ్యాకెట్‌లో ఈ ఏడాది ప్రముఖ తెలుగు వ్యక్తిగా మేన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైనారు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి. ఎన్టీ రామారావు, జనరల్ కృష్ణారావు వంటి వారిని ఎన్నుకున్న ఆంధ్రజ్యోతి పాఠకులు సుబ్బరామిరెడ్డికి ఆ పట్టం కట్టడంవిశేషమే।

నెల్లూరు జిల్లాలో తిక్కవరపు సుబ్బరామిరెడ్డికి సరితూగే సంపన్నులు చాలామంది వుండివచ్చు; కానీ ఆయనవలె నెల్లూరుకు పేరు తెచ్చేవారు ఎవరూలేరు. రాష్ట్రస్థాయిలో ప్రముఖుడుగా ఎదిగిన సుబ్బరామిరెడ్డిని 10 తేది విశాఖపట్నంలో 108 సంస్థలు కలిసి సన్మానిస్తున్నాయి.

చేపల పెంపకానికి

నెల్లూరుకు అతి దగ్గరలో, ట్రంకురోడ్ కమ్మపాలెం-నాయుడుపాలెం మధ్యలో, రెండువైపుల రోడ్డుగల, షుమారు 16 ఎకరాలు, రెండు ఫిల్టర్ పాయింట్లతో భూమి అమ్మబడును. చేపల పెంపకానికి అనుకూలమైనది. వివరాలకు:

టి. వనమాలి
మేనేజర్, జమీన్‌రైతు-నెల్లూరు ఫోన్: 4350

నెల్లూరు పురపాలక సంఘం

వేలం నోటీసు

నెల్లూరు పురపాలక సంఘమునకు సంబంధించిన జలగం వెంగళరావు మునిసిపల్ బిల్డింగ్సు మిద్దె పైభాగములో వున్న హాలుభాగము 3 సంవత్సరముల కాలమునకు గుత్తకిచ్చు హక్కును పురపాలక కమీషనర్‌గారిచేగాని వారిచే అనుమతిపొందిన యితర అధికారిచేగాని, పురపాలకసంఘ కార్యాలయము వద్ద 26-4-88 తేది సోమవారం ఉదయం 10-30 గంటలకు బహిరంగ వేలము వేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. వేలమునకు సంబంధించిన వేలము షరతులు మరియు ఇతర వివరములు ఆఫీసు పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

యస్. ఎ. సత్తార్ - కమీషనర్.

ఉత్తరక్రియలు



మా తల్లి
కేతిరెడ్డి వెంకటసుబ్బమ్మగారు

4-4-88 తేది సోమవారం స్వర్గస్తులైనారు.

14-4-88 గురువారం పెద్దకర్మ కావలిలో మా స్వగృహమునందు జరుపబడును.

దాన బంధువులకు; మిత్రులకు, తెలియపరచడమైనది.

కేతిరెడ్డి దశరథరామిరెడ్డి (కుమారుడు)
" సుందరరామిరెడ్డి "
" వెంకటసుబ్బారెడ్డి "
నల్లపరెడ్డి సులోచనమ్మ (కుమార్తె)

ఇందుకూరు పేట యువతి

(మొదటి పేజీ తరువాయి).

[illegible] అనగలిగిన [illegible] ఇచ్చిన [illegible] అయితే అవి ఉన్నీసా [illegible], పోలీసులు తమ దగ్గరే పెట్టుకున్నారట. ఇంకా ఏమి చేసిందంటే, పోలీసులు వచ్చినప్పుడు ఆ అమ్మాయి తండ్రి [illegible] తెలియదు. పోలీసులు కూడా ఈ కేసువిషయమై తమ దర్యాప్తును అర్థాంతరంగా నిలిపివేసినట్లున్నారు.

రహమ్మత్ ఉన్నీసాను కలిసిమాట్లాడటానికి ఈ విలేఖరిచేసిన ప్రయత్నం ఫలించలేదు. ఆమె 7 తేది ఉదయం మళ్ళీ సాయి కృష్ణను కలవటంకోసం హైదరాబాదు వెళ్ళిందట. ఆమె తల్లి చెప్తున్న వివరాలను బట్టి రహమత్ ఉన్నీసా సాయికృష్ణ కుటుంబంలో ఒకసభ్యురాలుగా మెలగేదట. తన తోపాటుగా తనచెల్లెలు రావూదా (18)ను కూడా ఒకటిన్నర సంవత్సరం నుంచి వాళ్ల ఇంట్లోనే వుంచిందట. సాయికృష్ణపిల్లలు, భార్య మాధవిలతో ఉన్నీసా కలిసి ఫోటోలుకూడా తీయించుకొనివుంచట. తన కూతురుకు శ్రీమతి మాధవి నగలు వేయించిందని, దాము దొంగతనానికి పాల్పడవలసిన అవసరం లేదని ఆమె చెపుతుంది.

ఉన్నీసా కుటుంబం చాలా పేదరికంలో వున్నట్లు వారిఇల్లుచూస్తేనే తెలిసిపోతుంది. ఆమెతల్లి, తండ్రి కూలిపనులకు వెళ్లేవారే. అటువంటి వారికి వున్నట్లుండి అంత సిరి ఎక్కడనుండి వచ్చిందనేది ప్రశ్న. నిజంగా ఉన్నీసా చోరీకి పాల్పడి వుంటే ముఖ్యమంత్రి కుటుంబీకులు ఎందుకు పట్టీపట్టనట్లు వున్నారు? ఆమెను, నగలను పోలీసులు తీసుకొని వెళ్ళినా వారెందుకు పట్టించుకోలేదు? తిరిగి ఎందుకు ఇచ్చేశారు? అవి పోలీసుల దగ్గరే ఎందుకు వుండిపోయాయి? ఉన్నీసాపట్ల అంతసౌమ్యంగా వ్యవహరించటానికి [illegible] కుటుంబం [illegible] తెలుసుకొనివుండాలి. [illegible] కుటుంబంలో [illegible] ఉన్నా [illegible]

అసలు ఉన్నీసా ముఖ్యమంత్రి ఇంట్లో స్థానం సంపాదించటమే విచిత్రంగావుంది. ఒక స్థాయిని క్రైస్తవ [illegible] వనిమనిషిగా వుంటూ ఆకస్మికంగా [illegible] వరాత్రైందట. రెండు మూడునెలలపాటు ఆమెకోసం వెతికి, దర్యాప్తు [illegible] సదలివేశారట. సంవత్సరం తరువాత శ్రీమతిమాధవి ఉన్నీసా తనదగ్గరవున్నట్లు జాబువ్రాసిందట. ఇల్లువదలి పారిపోయినయువతి హైదరాబాదుకు, అదీ ముఖ్యమంత్రి ఇంటికి ఎట్లా పోగల్గింది? కానీ కరోజు రోడ్డ్లోనిలబడి ఏడుస్తుంటే సాయికృష్ణ ఆయనకార్లో తనను కార్లో ఎక్కించుకొని పోయినట్లుఆమె ఇందుకూరుపేటలో చెప్పిందట. నమ్మటానికి ఇదిసినిమాకథ కాదుకదా!

ఉన్నీసా తనమధ్య కాలంలో అప్పుడప్పుడు ఇందుకూరుపేటకు రావడం, వచ్చేటప్పుడు ఖరీదైన నగలు తేవటం మామూలేనట. ఆమె తమ్ముడికి, సాయికృష్ణ పోలీసు సెల్లూరు [illegible] సీటు ఇప్పించి చదివిస్తున్నాడట. ఉన్నీసా పనిమనిషే అయితే అంత శ్రద్ధ ఎందుకు కల్గింది? పనిమనిషికంటే చనువుగా, ఆత్మీయంగా చూడుకునే వారైతే ఇప్పుడు దొంగతనం నేరారోపణపై పోలీసుల నెందుకు పంపారు? పోలీసులను పంపినవారు ఆ తర్వాత ఎందుకు మౌనం వహించవలసి వచ్చింది? ఇంత జరిగినతర్వాతకూడా ఉన్నీసా అంత ధైర్యంగా సాయి కృష్ణ దగ్గరకు మళ్ళీ ఎట్లావెళ్ళగలిగింది? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానాలు కావాలి. ఈ వుదంతంతర్వాత ఉన్నీసా చెల్లెలు రావూదను హైదరాబాదునుండి పంపివేశారట.

ముఖ్యమంత్రి [illegible] స్వేచ్ఛగా [illegible] విషయాలు ఎన్ని బయటపడగలవో? ✕

వెతలుపడకండి

(మొదటి పేజీ తరువాయి)

మలు మూలబడి, పంటలు ఎండిపోతే రాష్ట్రం కోలుకునేదెపుడు? మన ప్రభుత్వం [illegible] ఈ వాస్తవాలను గ్రహించలేకపోతున్నారు.

